ప్రకాశం జిల్లా తేదీ:10.10.2022

గ్రామ/వార్డ్ మహిళా పోలీసుల వీక్లీ విధులపై సమీక్షా సమావేశం నిర్వహించిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపియస్ గారు

గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే ధ్యేయంగా మహిళా పోలీసులు కృషి చెయ్యాలి: జిల్లా ఎస్పీ గారు

పోలీస్ అధికారులు వివిధ అంశాలపై మహిళా పోలీసులు ఇచ్చిన సమాచారాన్ని తరచు విశ్లేషిస్తూ వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలి: జిల్లా ఎస్పీ గారు

గత వారంలో మహిళా పోలీసుల నిర్వర్తించిన విధుల వివరాలు వీక్లీ డైరీ పోర్టల్‌లో పొందుపరిచిన తీరుపై పోలీసు అధికారులు మరియు గ్రామ/వార్డు సచివాలయ మహిళా పోలీసులతో ఎస్పీ గారు ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయం నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో శాంతి భద్రతలు, నేర నియంత్రణ, అసాంఘిక/చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, సైబర్ నేరాలు, లోన్ యాప్స్ లపై అవగాహన కార్యక్రమాలు మరియు ఇతర అంశాలపై గ్రామ/వార్డు మహిళా పోలీసులు నిర్వహిస్తున్న విధుల గురించి వీక్లీ పోర్టల్‌లో నమోదు చేసిన తీరును ఎస్పీ గారు స్వయంగా పరిశీలించి వారు మెరుగైన విధినిర్వహణకు తగిన మార్గదర్శకాలు జారీ చేసారు.

మహిళా పోలీసులు క్షేత్ర స్థాయిలో సివిల్ వివాదాలు, భూతగాదాలు/వివాదాలు, రాజకీయ గొడవలు, కుటుంబ తగాదాలు, కమ్యూనిటీ ఘర్షణలు, పాత కక్షలు, ఆర్థిక వివాదాలు, జాబ్ ఫ్రాడ్ లు, అసాంఘిక కార్యకలాపాలు మొదలైన వాటిని గుర్తించి ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరచాలని, గ్రామ ప్రజలకు సైబర్ మోసాలకు, లోన్ యాప్ దారుణాలకు గురి కాకుండా అవగాహన కల్పించాలని, కుటుంబ/భార్యభర్తల గొడవలు జరగకుండా కౌన్సిలింగ్ నిర్వహించాలని, వారంలో వారు చేపట్టిన పలు కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలు గురించి వీక్లీ పోర్టల్ లో విధిగా పొందుపరచాలని ఆదేశించారు.

పోలీసు స్టేషన్ల అధికారులు మహిళా పోలీసులు విధుల గురించి మంచి ఇంపుట్స్ తెలియచేస్తూ, వారు వివిధ అంశాలపై ఇచ్చిన సమాచారాన్ని తరచు విశ్లేషిస్తూ వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని, మహిళా పోలీస్ లు వారి చేపట్టిన కార్యక్రమాలు, తీసుకుంటున్న చర్యలు గురించి మహిళా పోలీస్ పోర్టల్ లో సక్రమంగా పొందుపరచేలా చూడాలని,

రానున్న లోక్ అదాలత్ లో రాజీపడదగిన కేసులను లిస్ట్ అవుట్ చేసి, రాజీపడేటట్లు ఇరువర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, ఎన్నో బాధలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారిపట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ఉన్నతమైన సేవలు అందించాలని సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) కె.నాగేశ్వర రావు గారు, *DSB DSP* బి.మరియాదాసు గారు, *DCRB* సిఐ యన్. శ్రీకాంత్ బాబు, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ జి. వెంకయ్య మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




Kishor Kumar D...
Galaxy S10+
Participants (56)
Mute
Stop Video
Security
Participants
Chat
Share Screen
Apps
Whiteboards
More
End



